# Government City College (Autonomous) Hyderabad-500002

**(Affiliated to Osmania University)**
**Accredited with $B^{++}$ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu

## PV Narasimha Rao Birth Anniversary

| Department | **Telugu** |
|---|---|
| Date | **28.06.2021** |
| Title | **PV Narasimha Rao Literature & Personality** |
| Resource Person | Surabhi Vani Devi, MLC, K.Ramchandra Murthy, Senior Journalist, Dr.Sanganabhatla Narsaiah, Kasturi Murali Krishna |
| Summary | **Objective**<br>Sri.P.V.Narasimha Rao, first Telugu person who took charge as the Prime Minister of India, introduced reforms and paved new paths for the country's progress. PV Narasimha rao is a polyglot and an eminent author. To introduce students to his literature and personality, Dept. of Telugu organized a webinar on the occasion of his centenary celebrations.<br>Smt.Surabhi Vanidevi, Member of the Telangana State Legislative Council and also daughter of P.V.Narasimha Rao participated as Chief Guest in the webinar. She said that the reforms introduced in India under the leadership of PV Narasimha Rao not only paved the way for the country's progress, but also made it stand tall next to the countries of the world. She said her father stood strong in political ups and downs, he acted with wisdom and moved forward on the path of victory. Vanidevi shared her experiences with her father.<br>Senior journalist K. Ramchandramurthy delivered the keynote address in the webinar. Speaking on the occasion, he said that although PV studied with Urdu as medium of instruction, he gained deep knowledge in Telugu language and literature and was praised for his literary works. He said that even though he had ascended to many positions at the state and national level, he did not neglect literature and won the praise of a great writer like Viswanatha Satyanarayana. PV, who is a polyglot, has also done remarkable work in the field of translation.<br>Other guests Dr.Sanganabhatla Narsaiah and Kasturi Muralikrishna analyzed the literary personality of PV. Dr.Bala Bhaskar, Principal presided over the webinar and Dr. J. Neeraja, Asst. Prof. of Telugu convened the webinar. Dr. Koyi Koteswara Rao, Smt. Avadhanam Sujatha, Smt. Anantalakshmi, Smt. Catherine, Dr. Kamala Sudharani and others participated. Students Akash and Rishi shared their feedback. |
| Students participated | 85 |

# Government City College (A)
# Hyderabad-500002
**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu


## Departement of Telugu

## 'పి.వి.నరసింహారావు –సాహిత్యం, వ్యక్తిత్వం '

28.06.2021

**సదస్సు లక్ష్యం**

భారతదేశంలో తొలి తెలుగు ప్రధానిగా బాధ్యతలను చేపట్టిన పి.వి.నరసింహారావు సాహసోపేతమైన సంస్కరణలు ప్రవేశపెట్టి దేశప్రగతికి కొత్త దారులు వేసిన శ్రీ పి.వి.నరసింహారావు బహు భాషావేత్త, అసమాన్య సాహితీవేత్త. వారి సాహిత్యాన్ని, వ్యక్తిత్వాన్ని విద్యార్థులకు పరిచయం చేయటం కోసం వారి శతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా తెలుగు శాఖ వెబినార్ ను ఏర్పాటు చేసింది.

భారతదేశంలో పి.వి.నరసింహారావు నేతృత్వంలో ప్రవేశపెట్టి సంస్కరణలు దేశప్రగతికి దారులు వేయటమే కాక, ప్రపంచ దేశాల పక్కన తల ఎత్తుకుని నిలబడేలా చేశాయని అంతర్జాల సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులు, పి.వి.నరసింహారావు తనయ శ్రీమతి సురభి వాణీదేవి అన్నారు. పివి అక్షరాన్ని నమ్ముకొని ఉత్తమ సాహితీవేత్తగా, బాహుభాషా వేత్తగా, రాజకీయ దురంధరుడుగా అత్యున్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు. రాజకీయ ఒడుదుడుకులు ఎదురైనప్పుడు విజ్ఞతతో వ్యవహరించి విజయపథంలో ముందుకు సాగారని అన్నారు. కుమార్తెగా తనకు పి వి గారితో వున్న అనుభవాలను ఆసక్తిదాయకంగా వాణీదేవి వివరించారు.

సభలో ప్రముఖ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పివి ఉర్దూ మీడియంలో చదువుకున్నపటికీ తెలుగు, భాషా సాహిత్యాల్లో ప్రగాఢమైన పట్టు సాధించి గొప్ప సాహితీ వేత్తగా అందరి మన్ననలు అందుకున్నారని కొనియాడారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో కీలకమైన పదవులు అధిరోహించినప్పటికీ సాహిత్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, స్ఫూర్తిదాయకమైన రచనలు చేసి విశ్వనాథ సత్యనారాయణలాంటి మహారచయిత ప్రశంసలు పొందారని అన్నారు. విద్యార్థి దశనుండే చందోబద్ధమైన కవితలు రాయడమే కాకుండా, చిరస్థాయిగా నిలిచిపోయే రచనలు చేశారని అన్నారు. 14 భాషలలో పండితుడైన పివి అనువాదరంగంలో కూడా విశేషమైన కృషి చేశారని వివరించారు. ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకులు డా. సంగనభట్ల నర్సయ్య, కస్తూరి మురళీకృష్ణ పివి సాహిత్య వ్యక్తిత్వాన్ని, ఆయన కథా సాహిత్యాన్ని విశ్లేషిస్తూ మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బాల భాస్కర్ అధ్యక్షత వహించిన సదస్సును, తెలుగు సహాయ ఆచార్యులు డా.జె.నీరజ సమన్వయం చేశారు. తెలుగు శాఖ సహాయ ఆచార్యులు డా. కోయి కోటేశ్వర రావు, శ్రీమతి అవధానం సుజాత, శ్రీమతి అనంతలక్ష్మి, శ్రీమతి కేథరిన్, డా.కమల సుధారాణి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆకాష్, ఋషి ఈ వెబినార్ తమకు ఎంతగానో ఉపయోగపడిందని తమ స్పందన తెలియజేశారు.

## ప్రభుత్వ సిటీ కళాశాల (A), హైదరాబాదు

# శ్రీ పి.వి.నరసింహారావు సాహిత్యం-వ్యక్తిత్వం

పివి శత జయంతి (28.06.1921-28.06.2021) సందర్భంగా

అంతర్జాల సదస్సు



**26.06.2021**

**ఉ.10.30 గం**

| | | | |
|---|---|---|---|
| ముఖ్య అతిథి | : | **శ్రీమతి సురభి వాణి దేవి,** | శాసనమండలి సభ్యులు , తెలంగాణ |
| విశిష్ట అతిథి | : | **శ్రీ నవీన్ మిత్తల్ IAS,** | కమీషనర్, కళాశాల విద్యాశాఖ |
| కీలకోపన్యాసం | : | **శ్రీ.కె.రామచంద్ర మూర్తి,** | ప్రముఖ పాత్రికేయులు |
| అధ్యక్షులు | : | **డా.పి.బాలభాస్కర్,** | ప్రిన్సిపాల్, ప్రభుత్వ సిటీ కళాశాల |

## వక్తలు

**పివి సాహిత్య వ్యక్తిత్వం**

డా.సంగనభట్ల నర్సయ్య, ప్రముఖ పరిశోధకులు, విమర్శకులు

**సృజనశీలిగా పివి**


శ్రీ కస్తూరి మురళీకృష్ణ, ప్రముఖ రచయిత, అనువాదకులు

**నిర్వహణ**

డా.కోయి కోటేశ్వర రావు
డా.జె.నీరజ
శ్రీమతి ఏ.సుజాత
శ్రీమతి ఎన్.అనంత లక్ష్మి
శ్రీమతి బి.కేథరీన
డా.పి.కమల సుధారాణి

తెలుగు శాఖ,
ప్రభుత్వ సిటీ కళాశాల

Smt.Surabhi Vanidevi Addressing the participants










Keynote by K.Ramachandra Murthy

# Faculty coordinating the webinar






# దేశ ప్రగతికి పీవీ కొత్తదారులు: వాణీదేవి


చార్మినార్, న్యూస్‌టుడే: భారత్‌లో సాహసోపేత సంస్కరణలు ప్రవేశ పెట్టి దేశ ప్రగతికి పీవీ నర్సింహారావు కొత్తదారులు వేశారని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు సురభి వాణీదేవి పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగుశాఖ ఆధ్యర్యంలో 'పూర్వ ప్రధాని పీవీ నర్సింహారావు సాహిత్యం-వ్యక్తిత్వం' అంశంపై ఏర్పాటు చేసిన అంతర్జాల సదస్సులో ఆమె పాల్గొన్నారు. పీవీ కుమార్తెగా ఆయనతో ఉన్న అనుభవాలను ఆసక్తిదాయకంగా వివరించారు. ప్రముఖ పాత్రికేయుడు కె.రామచంద్ర మూర్తి, డాక్టర్ సంగనభట్ల నర్సయ్య, కస్తూరి మురళీకృష్ణ పీవీ సాహిత్య, వ్యక్తిత్వాన్ని విశ్లేషిస్తూ ప్రసంగించారు. సదస్సుకు సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాలభాస్కర్ అధ్యక్షత వహించగా.. తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ జె.నీరజ సమన్వయకర్తగా వ్యవహరించారు. తెలుగుశాఖ సహాయ ఆచార్యులు డాక్టర్ కోటేశ్వరరావు, అవదానం సుజాత, అనంతలక్ష్మి, కేథరిస్, డాక్టర్ కమలసుధారాణి తదితరులు పాల్గొన్నారు.

Press Coverage

# బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నర్సింహారావు

● ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

**చార్మినార్:** దేశంలో పి.వి.నర్సింహారావు సాహసోపేతమైన సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ప్రగతికి సరికొత్త బాటలు వేశారని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు సురభి వాణీదేవి అన్నారు. మాజీ ప్రధాని పి.వి.నర్సింహారావు సాహిత్యం వ్యక్తిత్వం అనే అంశంపై ప్రభుత్వ సిటీ కళాశాలలో శనివారం తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాణీదేవి మాట్లాడుతూ... పీవీ అక్షరాన్ని నమ్ముకొని ఉత్తమ సాహితీవేత్తగా, బహుభాషా కోవిదుడిగా, రాజకీయ దురంధరుడుగా అత్యున్నత స్థాయికి చేరుకున్నారన్నారు. కుమార్తెగా పి.వి.నర్సింహారావుతో తనకున్న అనుభవాలను ఆసక్తిదాయకంగా వివరించారు. సభలో కీలకోపన్యాసం చేసిన ప్రముఖ పాత్రికేయులు కె.రాంచంద్రమూర్తి మాట్లాడుతూ... రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో కీలక పదవులు అధిరోహించినా... సాహిత్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా స్ఫూర్తిదాయకమైన రచనలు చేసి విశ్వనాథ సత్యనారాయణ లాంటి మహా రచయిత ప్రశంసలు పొందారన్నారు. సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ అధ్యక్షతన వహించగా... తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ జె.నీరజ సమన్వయకర్తగా వ్యవహరించారు. తెలుగు శాఖ సహాయ ఆచార్యులు డాక్టర్ కోయి కోటేశ్వరరావు, అవధానం సుజాత, అనంతలక్ష్మీ, కేథరిన్, డాక్టర్ కమల సుధారాణి తదితరులు పాల్గొన్నారు.




నవతెలంగాణ

# 'సాహిత్యం, రాజకీయ రంగాల్లో పీవీ శైలి విలక్షణం'

**నవతెలంగాణ-కల్చరల్**

భారతదేశంలో పీవీ నరసింహారావు సాహసోపేతమైన సంస్కరణలు ప్రవేశపెట్టి దేశప్రగతికి కొత్త దారులు వేశారని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు సురభి వాణీ దేవి అన్నారు. పూర్వ ప్రధాని పీవీ నరసింహారావు 'సాహిత్యం-వ్యక్తిత్వం' అనే అంశం పై ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాల సదస్సు జరిగింది, ముఖ్య అతిథిగా పాల్గొన్న వాణీదేవి మాట్లాడుతూ పీవీ అక్షరాన్ని నమ్ముకొని ఉత్తమ సాహితీ వేత్తగా, బహుభాషా వేత్తగా, రాజకీయ దురంధరుడుగా అత్యున్నత స్థాయికి చేరుకున్నారని కొనయాడారు. రాజకీయ ఒడిదుడుకులు ఎదురైనప్పుడు విజ్ఞతతో వ్యవహరించి విజయ పథంలో ముందుకు సాగారన్నారు. ప్రముఖ పాత్రికేయులు కె. రాంచంద్రమూర్తి మాట్లాడుతూ పీవీ ఉర్దూ మీడియంలో చదువుకున్నపటికీ తెలుగు, భాషా



సాహిత్యాల్లో ప్రగాఢమైన పట్టు సాధించి గొప్ప సాహితీ వేత్తగా అందరి మన్ననలు అందుకున్నారని కొనియాడారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో కీలకమైన పదవులు అధిరోహించినప్పటికీ సాహిత్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, స్ఫూర్తి దాయకమైన రచనలు చేసి విశ్వనాథ సత్యనారాయణ లాంటి మహా రచయిత ప్రశంస లు పొందారని చెప్పారు. 14 భాషల్లో పండితుడైన పీవీ అనువాద రంగంలో కూడా విశేషమైన కృషి చేశారని వివరించారు. ప్రముఖ సాహితీ వేత్త, పరిశోదకులు డా. సంగనభట్ల నర్సయ్య, కస్తూరి మురళీ కృష్ణ పి వి సాహిత్య వ్యక్తి త్వాన్ని, ఆయన కథా సాహిత్యాన్ని విశ్లేషిస్తూ మాట్లాడారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డా బాల భాస్కర్ అధ్యక్షత వహించగా, తెలుగు సహాయ ఆచార్యులు డా.జె నీరజ సమన్వయ కర్తగా వ్యవహరించారు. తెలుగు శాఖ సహాయ ఆచార్యులు డా. కోయి కోటేశ్వర రావు, అవధానం సుజాత, అనంతలక్ష్మి, కేథరిన్, డా కమలసుధా రాణి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆకాష్, ఋషి ఈ వెబినార్ తమకు ఎంతగానో ఉపయోగపడిందని తమ స్పందన తెలియజేశారు.